

గజ్వేల్ : గిరిపల్లిలో ఆర్థికసాయం అందజేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, గుంటుకరాజు, శ్రీనివాస్‌రెడ్డి

గజ్వేల్ : ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్ : హరీశ్‌రావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

బెజ్జంకి : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు

హుస్నాబాద్ : సిద్దిపేట బీఆర్ఎస్ కార్యాలయం ఆవరణలో హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా మాజీమంత్రి హరీశ్‌రావు పుట్టినరోజు వేడుకలు

జిల్లా వ్యాప్తంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున కేకులు కట్ చేశారు. ప్రజాప్రతినిధులు దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు హరీశ్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, జూన్ 3

కొండపాక(కుకునూరుపల్లి): దుద్దెడలో స్వయంభూ శంభూ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

దుబ్బాక: మాజీమంత్రి హరీశ్‌రావు పుట్టినరోజు వేడుకల సందర్భంగా హరీశ్‌రావుతో కలిసి కేక్ కట్ చేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చిన్నకోడూరు : చిన్నకోడూరులో నాయకుల మధ్య పుట్టినరోజు జరుపుకొంటున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట : వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బీ ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, నాయకులు

కుకునూరుపల్లి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ మంత్రి హరీశ్‌రావు పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట టౌన్ : బాలాసదనంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ కాటం శోభారఘురామ్

రాయపోల్ : మాజీ మంత్రి హరీశ్‌రావుకు పుట్టినరోజు శుభకాంక్షలు తెలుపుతున్న నేతలు

హుస్నాబాద్‌రూరల్ : పాట్లపల్లిలో పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోహెడ : హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కోహెడ మండల ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

నాయకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

చిన్నకోడూరులోని శ్రీ నాయకమ్మ అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

చిన్నకోడూరు, జూన్ 3 : శ్రీ నాయకమ్మ దయతో ఈ ప్రాంతమంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తెలిపారు. మండల కేంద్రమైన చిన్నకోడూరులోని శ్రీ నాయకమ్మ ఉత్సవాల్లో సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు, రైతులపై పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

తాళం వేసిన ఆలయాలే టార్గెట్..

నిందితుడిని చూపుతున్న ఏసీపీ

సిద్దిపేటరూరల్,జూన్ 3 : జిల్లావ్యాప్తంగా తాళం వేసి ఉన్న ఆలయాలే టార్గెట్‌గా చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని సిద్దిపేట రూరల్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సిద్దిపేట ఏసీపీ జి.మధు కార్యాలయం లో వివరాలు వెల్లడించారు. ఏప్రిల్ 19న రాత్రి ఇర్కోడులోని మల్లన్న గుడి తాళం పగులగొట్టి మూడు పంచలోహ విగ్రహాలు, హుండీలోని డబ్బును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు గ్రామానికి చెందిన చల్లా విజయ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కేసు పరిశోధనలో భాగంగా సోమవారం ఉదయం ఏడుగంటకు ఇర్కోడు శివారులో ఎస్సై అపూర్వరెడ్డి వాహనాలు తనిఖీలు చేపడుతుండగా ఆటోను పోలీసులు నిలిపివేయగా అందులోని వ్యక్తి పారిపోయేందుకు ప్రయత్నించాడు. వెంబడించి అతడిని పట్టుకొని విచారించగా అతడి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా బంగారు అభరణాలు, డబ్బులు ఉండడంతో పూర్తిస్థాయిలో విచారించారు. నిందితుడు చిట్యాల రాజిరెడ్డి (29) గ్రామం రుద్రారం, మిరుదొడ్డి మండ ల వాసిగా గుర్తించారు. ఇటీవల పలు చోరీల్లో దొంగిలించినట్లు తేలిందని ఏసీపీ తెలిపారు. ఇప్పటివరకు సిద్దిపేట రూరల్ మండలంలోని తోర్నాల, ఇర్కోడు, మిరుదొడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ధర్మారం, లక్ష్మీనగర్, కాసులాబాద్, చిన్నకోడూర్,రాంసాగర్, అనాజీపేట్ గ్రామాల్లో ఆలయాల్లో చోరీ చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 13.5 గ్రాముల బంగారు అభరణాలు స్వాధీనం చేసుకున్నామని వాటిని మీడియాకు చూపించారు. నిందితుడుని ఎస్సై అపూర్వరెడ్డి అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ శ్రీను, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: KAMAREDDY

H.M.O.P.No. 18 of 2022

Between:

GunnalaSwamy ...Petitioner

AND

Smt. Gunnala @ Pathakati Jyothi @ Sumalatha ... Respondent

To.

Smt. Gunnala @ Pathakati Jyothi @ Sumalatha W/o Gunnala Swamy, aged 26 years, Occ: Housewife, R/o H.No.3-48, Rajakkapet village of Dubbak mandal, Siddipet District. T.S.

Take notice that the petitioner has filed the above H.M.O.P against you for dissolution of marriage and the notices sent to you several times; same were un-served as unclaimed. The above case is posted on **07.06.2024** for your appearance in the above court. You hereby informed to appear in the above court on **07.06.2024** at 10.30 am in person or through Advocate, failing which the matter will be heard and decided in exparte.

//By order of the Court//

Sd/-

B.VINOD KUMAR ,

K.VENKAT REDDY, Advocates

Siricilla Town & Mandal Rajanna Siricilla Dist. Cell: 7386678413

పనులు త్వరగా పూర్తి చేయాలి

హుస్నాబాద్‌టౌన్, జూన్ 3 : ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రహదారి విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న సూచించారు. జాతీయ రహదారి అధికారులతో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ గౌడ్, ఏఈ శశిధర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

సన్మానం పొందిన స్వరూప, పుష్పలను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్, జూన్ 3 : హుస్నాబాద్ ప్రాంతంలో తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమకారులను సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం జరిగిన దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఉద్యమంలో మొదటి నుంచి చివరి వరకు పాల్గొన్న పట్టణానికి చెందిన యాటకార్ల స్వరూప, బండి పుష్పలను సన్మానించి దశాబ్ది ఉత్సవాల జ్ఞాపికలను అందజేశారు.

హైనా దాడిలో జీవాలు మృతి

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 3 : హైనా దాడిలో జీవాలు మృతి చెందిన సంఘటన ధూళిమిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామ శివారుపల్లె జెల్లగూడెంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు మండెపల్లి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే జీవాలను మేపుకొని రాత్రి దొడ్లో తోలి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. సోమవారం ఉదయం దొడ్డి వద్దకు వెళ్లి చూడగా మూడు జీవాలు మృతి చెందడంతో పాటు 20 జీవాలు తీవ్రంగా గాయపడి రక్తం మడుగులో పడిఉన్నట్లు తెలిపారు. జీవాలు మృతి చెంది గాయపడడంతో తనకు తీవ్రంగా నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. జీవాల మందపై హైనా దాడి చేసి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. మృతి చెందిన జీవాలను మద్దూరు పశు వైద్యాధికారి డాక్టర్ హరికిషన్ సందర్శించి, పంచనామా నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

దుబ్బాక,జూన్ 3 : ఓ గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో సైకిల్‌పై వెళ్తున్న వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన సోమవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేటలో నెలకొంది. దుబ్బాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లచ్చపేటలోని మోడల్‌స్కూల్ సమీపంలో సోమవారం ఉదయం సైకిల్‌పై వెళ్తున్న గూడూరి రంగయ్య (65) అనే వృద్ధుడిని అతి వేగంతో వచ్చిన ఓ గుర్తు తెలియని ద్విచక్ర వాహనదారుడు ఢీ కొట్టి వెళ్లాడు. మృతుడి భార్య శివకన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గంగా రాజు తెలిపారు.

సన్మానం..

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో సోమవారం తెలంగాణ గ్యాస్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. గ్యాస్ డీలర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

-మిరుదొడ్డి, జూన్ 3

వేధింపులు భరించలేకపోతున్నాం..

దుబ్బాక, జూన్ 3 : విలేకరుల వేధింపులను నిరసిస్తూ దుబ్బాకలో సోమవారం ఆర్ఎంపీలు, మెడికల్ దుకాణాదారులు బంద్ పాటించి నిరసన తెలిపారు. దుబ్బాకలో పలు యూ ట్యూబ్, పీడీఎఫ్ రిపోర్టరులు వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు నెలకొన్నాయి. ఇటీవల కాలంలో దుబ్బాక పట్టణంతో పాటు మండలంలోని ఆకారం, లచ్చపేట గ్రామాల్లో ఆర్ఎంపీలతో పాటు దుబ్బాక పట్టణంలో మెడికల్ దుకాణాదారులకు డబ్బులివ్వాలని పలు యూట్యూబ్, పీడీఎఫ్ విలేకరులు డిమాండ్‌తో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరుల ముసుగులో పలువురు వేదింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇటీవల లచ్చపేటలో ఓ ఆర్ఎంపీ వైద్యుడిని డబ్బుల కోసం ఓ యూ ట్యూబ్ రిపోర్టర్ మారోజు లక్ష్మణ్ వేదింపులకు గురి చేశాడని , అతడి వైఖరిని నిరసిస్తూ సోమవారం మెడికల్ అసోసియేషన్, ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. దుబ్బాక పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఆర్ఎంపీలు, మెడికల్ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. నల్ల బ్యాడ్జిలు ధరించి శాంతీయూతంగా ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం దుబ్బాక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నిరసనలో దుబ్బాక మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్లకొండ శ్రీధర్, ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, దుకాణాదారులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

మద్దూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 3 : మద్దూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. 32 ఏండ్ల తర్వాత ఒక్క చోట చేరిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితులతో ఆట పాటలతో సందడి చేస్తూ ఉల్లాసంగా గడిపారు.

చేర్యాల పట్టణంలోని మహర్షి జూనియర్ కళాశాలలో 2007-2009లో ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థులు 15 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం ఆనందోత్సాహాల మధ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాధవి సదానందం, కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

-కొమురవెల్లి/ చేర్యాల, జూన్ 3

ఈవీఎంల గోదాంను పరిశీలించిన కలెక్టర్

ఈవీఎం గోదాం ను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, జూన్ 3 : జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మను చౌదరి సోమవారం కలెక్టరేట్ కార్యాలయం పక్కన గల ఈవీఎం గోదాంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ అనంతరం ఈవీఎం యంత్రాలను గోదాంలో భద్రపర్చేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. గోదాంలో కెమెరాలు పనిచేసేలా చెక్ చేసుకోవాలన్నారు. గోదాం చుట్టు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.

కౌంటింగ్ అబ్జర్వర్ నజ్మాను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్

సిద్దిపేట కమాన్, జూన్ 3 : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్ అబ్జర్వర్ నజ్మాను సిద్దిపేట హరిత మినర్వా హోటల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మనుచౌదరి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని సిరిసిల్ల, మానకొండూర్, హుజూరాబాద్, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ పరిశీలనకు అబ్జర్వర్‌గా నియమితులైన నజ్మాతో కౌంటింగ్ ప్రక్రియ గురించి సిద్దిపేట జిల్లా కలెక్టర్ కాసేపు చర్చించారు.

పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 3 : కొండపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రవీంద్ర నగర్‌లో అమ్మకమిటీ, గ్రామ సమైక్య సభ్యుల ఆధ్వర్యంలో కుడుతున్న యూనిఫామ్‌లను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు రామస్వామి, తిరుపతిరెడ్డి, ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

కలెక్టర్ ను కలిసిన జిల్లా నూతన వ్యవసాయాధికారి

సిద్దిపేట, జూన్ 3: జిల్లా నూతన వ్యవసాయ అధికారిగా నియమించబడిన పి. మహేశ్ సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ మనుచౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. మహేశ్ ఇంతకుముందు హుస్నాబాద్ ఏడీఏగా విధులు నిర్వహించారు.

యూనిఫామ్ అందించాలి

బెజ్జంకి, జూన్ 3 : ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభంలోపే యూనిఫామ్స్‌ను అందించాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంతోపాటు, గాగిల్లాపూర్ గ్రామంలో కొనసాగుతున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికం గా తనిఖీ చేశారు. మండలంలో 1453 ఏక రూప దుస్తులకు ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏపీఎం నర్సయ్య, సీసీలు సారయ్య, తిరుపతి తదితరులు ఉన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు ఫైరింగ్ శిక్షణ

గజ్వేల్, జూన్ 3 : గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణలో భాగంగా సోమవారం మూడో రోజు క్యాడెట్లకు ఫైరింగ్ శిక్షణ ఇచ్చారు. రాజగోపాల్‌పేట రేంజ్ వద్ద వందమంది క్యాడెట్లకు ఫైరింగ్ శిక్షణ ఇచ్చారు. క్యాడెట్లకు సాయంత్రం సమయంలో క్రీడాపోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సుబేదర్ మేజర్ రామ్‌హరి, ఎన్‌సీసీ అధికారులు నరోత్తంకుమార్, సంధ్యరాణి, భవానీ పాల్గొన్నారు.

రైతుల ధర్నా, రాస్తారోకో

తొగుట, జూన్ 3 : ఆరుగాలం పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతన్న కష్టాలు వర్ణతీతం పట్టించుకొని అధికారులు, నాయకులు ప్రజాపాలన అని చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని రైతన్నల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట జిల్లా తొగుట మండలం తూక్కపూర్‌లో రైతులు రోడ్డుపై బైఠయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తాము పండించిన పంటలను వెంటనే కోనుగోలు చేయాలని రైతులు రోడ్డుపై ధర్నా చేపట్టారు. రైతుల ధాన్యం కోనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

శిథిలావస్థ ఇండ్లకు నోటీసులు

హుస్నాబాద్‌టౌన్, జూన్ 3 : భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో శిథిలమైన ఇండ్లలో ఉండొద్దు అంటూ మున్సిపల్ అధికారులు పలువురు ఇండ్ల యజమానులకు సోమవారం నోటీసులు జారీచేశారు.

144 సెక్షన్ అమలు

సిద్దిపేట అర్బన్, జూన్ 3 : నేడు లోక్ సభ ఎన్నికల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట కమిషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ తెలిపారు. ఈ మేరకు నేటి ఉదయం 6 నుంచి బుధవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని సీపీ తెలిపారు.

ఉత్తమ సేవలకు దక్కిన గుర్తింపు

ఏఎస్సై నాగేశ్వర్‌రావుకు ఉత్తమ పోలీస్ పథకం అందిస్తున్న సీపీ అనురాధ

ములుగు, జూన్ 3 : ములుగులోని పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వర్‌రావు విధినిర్వహణలో తాను చూపిన అంకితభావాన్ని గుర్తించిన ఉన్నతాధికారులు ఉత్తమ పోలీస్ పథకం అవార్డును అందించారు. సోమవా రం సిద్దిపేట లోని కమిషనర్ కార్యాలయం లో సీపీ అనురాధ నుంచి ఆయన ఈ పథకాన్ని అందుకున్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

భూపతిరెడ్డి(ఫైల్)

మద్దూరు(ధూళిమిట్ట), జూన్3 : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామ మాజీ సర్పంచ్ చిల్వూరి భూపతిరెడ్డి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మృతి చెం దాడు. భూ పతిరెడ్డి రేబర్తి గ్రామ సర్పంచ్‌గా 1989-95 సంవత్సరాల మధ్యలో పనిచేసి, గ్రామ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేసినట్లు గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. భూపతిరెడ్డి అంత్యక్రియలలో వివి ధ పార్టీల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

ఆర్థిక సాయం..

దుబ్బాక, జూన్ 3 : గత 5 నెలల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొండ బాలకృష్ణ కుటుంబానికి పార్టీ తరుపున రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని సోమవారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. అనంతరం అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతున్న పోతారం గ్రామ మాజీ సర్పంచ్ గడీల జనార్దన్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు. జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి